


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి
అడ్వకేట్ B.A.LL.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 12-09-2025 సంపుటి : 07 సంచిక : 123 పేజీలు : 8 వెల : రూ 3-00


# 13న ప్రధాని మోడీ మణిపూర్ పర్యటన



## అక్కడి ప్రజల్లో సర్వత్రా ఆసక్తి
## ఎలాంటి హామీలు ఇస్తారన్న ఉత్కంఠ

న్యూఢిల్లీ,సెప్టెంబర్11 ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 13న కల్లోలిత మణిపూర్‌ను సందర్శించనున్నారు. విదేశాలకు వెళుతున్న మోడీ మణిపూర్ మాత్రం వెళ్లడం లేదని విపక్షాలు విమర్శలు చేస్తున్న వేళ ఆయన మణిపూర్ పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది. అక్కడి ప్రజలతో మాట్లాడి వారికి స్వాంతన కలిగించే అవకాశం ఉంది. బ్రిటిష్ వలసపాలకులు మణిపూర్‌ను కొండ ప్రాంతాలు, మైదాన ప్రాంతాలుగా విభజించి ఆ రెండిటిని వేర్వేరు పరిపాలనా వ్యవస్థల కింద ఉంచారు. ఈ వేర్పాటు- కొండ ప్రాంతాలలో అధికంగా ఉండే కుకీజోలు, మైదాన ప్రాంతాలలో సంపూర్ణ ప్రాబల్యమున్న మెయితీల మధ్య వైమనస్యతను సృష్టించించింది. అది క్రమంగా తీవ్రతను సంతరించుకుని ఇప్పటికీ వైషమ్యాలను రగుల్కొలుపుతోంది.కొండ ప్రాంతాలలో ఉండే కుకీజోలు, ఇంకా నాగాలు మొదలైన తెగలవారు రాష్ట్ర జనాభాలో 47 శాతంగా ఉన్నారు. అయితే వీరి అధీనంలో విస్తారమైన భూములు ఉన్నాయి. మైదాన ప్రాంతాలలో ఉండే మెయితీలు రాష్ట్ర జనాభాలో 53 శాతంగా ఉన్నారు వీరికి భూ వసతి తక్కువే అయినప్పటికీ మొదటి నుంచీ రాజకీయ అధికారం చెలాయిస్తున్న సామాజిక వర్గమిది. భూమి హక్కులతో పాటు- రాజకీయ అధికారంలో అసమ ప్రాతినిధ్యం విషయమై ఇరువర్గాల మధ్య ఘర్షణలు ఎప్పటి నుంచో ఉన్నాయి. స్వతంత్ర భారతదేశంలో ప్రభుత్వాలు అనుసరించిన విధానాలతో ఆ ఘర్షణలు విషమించాయి. రాష్ట్ర రాజకీయాలపై పెత్తనం చెలాయిస్తున్న మెయితీలు తమకు షెడ్యూల్డు తెగ హోదా సాధించుకునేందుకు పూనుకున్నారు. తద్వారా కొండ ప్రాంతాలలోని భూములను తమ ఆర్థిక బలంతో కైవసం చేసుకోవచ్చునేది వారి ఆలోచన. మణిపూర్ హైకోర్టు 2023 ఏప్రిల్ 14న మెయితీలకు ఎస్టీ హోదా ఇవ్వాలని ఆనాడు అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ప్రభుత్వానికి సూచించింది. మెయితీలకు ఎస్టీ హోదా లభిస్తే కొండ ప్రాంతాల భూములు సమస్తమూ వారి అధీనమవుతాయని తమకు మనుగడే కష్టమవుతుందని కుకీలు ఆందోళనకు గురయ్యారు. తమ భవిష్యత్తును కాపాడుకునేందుకు కుకీజోలు పోరాటపథం పట్టారు. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ పూర్తిగా మెయితీ పక్షపాతం వహించారు. కుకీజోల అలజడిని నిర్లక్ష్యం చేశారు. పైగా వారిని నార్కో టెర్రరిస్టులు అని నిందించారు. దీంతో కుకీజోలు మే 3న ఒక బృహత్ నిరసన ప్రదర్శనకు ఉద్యుక్తులయ్యారు. మెయితీలు ప్రతిదాడులకు పూనుకున్నారు. హింస ప్రజ్వరిల్లింది. అది దావానలంలా రాష్ట్రమంతటా వ్యాపించింది. వందల మంది బలయ్యారు. వేలాది ప్రజలు నిరాశ్రయులయ్యారు. రెండేళ్లు దాటినా ఆ హింసాగ్నులు ఇంకా పూర్తిగా ఆరనేలేదు. మెయితీలు, కుకీజోలను దహించివేస్తున్న పరస్పర విద్వేషాగ్నులు మణిపురి సమాజాన్ని సైనికీకరణ చేశాయి. సంక్షోభానికి కారకుడైన ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ చివరకు పరిస్థితులు పూర్తిగా దిగజారిపోయిన తరువాత రాజీనామా చేశారు. ఆయన స్థానంలో ఎవరిని నియమించాలో తేల్చుకోలేకపోయిన మోదీ సర్కార్ రాష్ట్రపతి పాలనను విధించింది. అయినా పరిస్థితులు యథాతథంగా కొనసాగుతున్నాయి.మెయితీలతో తమ సహజీవనం అసాధ్యమని, తమ ప్రాంతాలకు శాసన నిర్మాణ అధికారాలతో కేంద్ర పాలిత ప్రాంత హోదా నివ్వాలని కుకీజోలు డిమాండ్ చేస్తున్నారు. మెయితీలు, కుకీజోల మధ్య హింసాత్మక ఘర్షణలను నివారించేందుకు ఇరువర్గాల ప్రాంతాల మధ్య తటస్థ మండలాల నేర్పాటు- చేసి వాటిని కేంద్ర భద్రతా బలగాల కాపలాలో ఉంచారు. దీనివల్ల మణిపూర్‌లో ప్రజల, సరుకుల రవాణా నిర్నిరోధంగా సాగడం అసాధ్యమైపోయింది. మణిపూర్‌లో పరిస్థితులు మెరుగుపడాలంటే కొత్త ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రజాస్వామ్య పాలనను పునరుద్ధరించాలి. ఇది జరగాలంటే బీజేపీతో సహా అన్ని రాజకీయ పక్షాలు విశాల దృక్పథంతో నిర్ణయాలు తీసుకోవల్సి ఉంది. ఇలా అతలాకుతలమైన ఈశాన్య భారత రాష్ట్రం శాంతి సాధించాలి. ప్రధాని మోదీ పర్యటనతో మార్పు వస్తుందా అన్నది చూడాలి.

# నేపాల్ నుంచి ఏపీకి చేరుకున్న స్పెషల్ ఫ్లైట్..



అమరావతి: నేపాల్‌లో కొనసాగుతున్న ఉద్రిక్తతల వేళ.. అక్కడ చిక్కుకున్న తెలుగు వారిని క్షేమంగా తీసుకురావడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. ఈ నేపథ్యంలో మంత్రి నారా లోకేశ్ నిరంతర కృషితో బాధితులు ఏపీకి చేరుకున్నారు. ఖాట్మండూ నుంచి ఏపీ స్పెషల్ ఎయిర్ క్రాఫ్ట్‌లో వారంతా ల్యాండ్ అయ్యారు. సొంత రాష్ట్రానికి వచ్చిన ఆనందంలో ప్రయాణికులు హర్షధ్వానాలు చేశారు.సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ చొరవ తీసుకుని ఈ ఫ్లైట్ ఏర్పాటు చేశారని వారు తెలిపారు. తమపై సురక్షితంగా తీసుకొచ్చినందుకు.. సీఎం చంద్రబాబు, నారా లోకేశ్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జై చంద్రబాబు, జై నారా లోకేశ్ అంటూ నినాదాలు చేశారు.నేపాల్‌లో కొనసాగుతున్న అశాంతి మధ్య చిక్కుకున్న తెలుగు పౌరులను తిరిగి తీసుకురావడానికి మంత్రి నారా లోకేశ్ ప్రత్యక్ష బాధ్యత తీసుకున్న విషయం తెలిసిందే. బాధితులు.. వారి కుటుంబాల సమాచారం, సహాయం పొందడానికి ఏపీ ప్రభుత్వం హెల్ప్‌లైన్ కూడా ప్రారంభించారు. ఢిల్లీలోని ఏపీ భవన్, విదేశాంగ మంత్రిత్వ శాఖ, పౌర విమానయాన అధికారుల సమన్వయంతో వారిని తిరిగి రప్పించేందుకు ప్రయత్నాలు చేశారు. అక్కడ చిక్కుకున్న పౌరులతో నేరుగా మాట్లాడి.. వారికి రక్షణ, భద్రతకు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ఏపీ పౌరులను నారా లోకేశ్ ప్రత్యేక విమానంలో సురక్షితంగా ఏపీకి తీసుకొచ్చారు.

# దోపిడీ చేయడంలో కాకణికి డాక్టరేట్ ఇవ్వాలి..

## సోమిరెడ్డి విసుర్లు

నెల్లూరు, సెప్టెంబరు 11 : ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో జగన్ అండ్ కో రూ.3 వేల కోట్లు దోచుకున్నారని మాజీమంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. వైసీపీ హయాంలో మద్యపాన నిషేధం అని చెప్పి 30వేల మంది మహిళల తాళ్లు తెంచిన ఘనత వైసీపీదేనని ఆక్షేపించారు. నెల్లూరులో సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డికి టీడీపీని, తనను తిట్టందే తిన్నది అరగదని... తిన్నది అరగక ఆపరేషన్ చేయించుకున్నది కాకణినేనని ఎద్దేవా చేశారు.కాకాణి, రామిరెడ్డిపై ఎనిమిది కేసులు ఉన్నాయని గుర్తుచేశారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే నైతిక అర్హత కాకాణికి లేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో పేదలకు సంక్షేమం, నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయని తెలిపారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సభను ప్రజలు విజయవంతం చేశారని చెప్పుకొచ్చారు. నెల్లూరులో సాగరమాల నేషనల్ హైవే రోడ్డు పనులు అద్భుతంగా జరుగుతున్నాయని వివరించారు. ఏఎంఆర్, మేకపాటి కుటుంబ సభ్యులు నిజాయితీగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. గ్రావెల్, ఇసుకకు వారు డబ్బులు కట్టి తోలుకుంటున్నారని స్పష్టం చేశారు. ఆ నిర్మాణ పనులను వైసీపీకి చెందిన వ్యక్తులే చేస్తున్నారని క్లారిటీ ఇచ్చారు.

# పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయం..

## తీర్పు రిజర్వు చేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11: పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణీత సమయం లోపు ఆమోదం తెలపాలంటూ జరిగిన విచారణపై సుప్రీంకోర్టు తన తీర్పును గురువారం రిజర్వ్ చేసింది. ఈ అంశంపై దాదాపు 10 రోజులపాటు సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. అనంతరం ఈ కేసులో తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించింది. రాష్ట్రపతి కానీ, గవర్నర్లు కానీ బిల్లులు ఆమోదించకుండా పెండింగ్‌లో పెడితే.. ఆటోమేటిక్‌గా మూడు నెలల తర్వాత అవి ఆమోదం పొందినట్లేనంటూ గతంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇక ఈ తీర్పులోని అంశాలపై ఉన్నత న్యాయస్థానం రిఫరెన్స్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరిన విషయం విదితమే. అయితే గతంలో తమిళనాడు కేసులో గవర్నర్లు నిరవధికంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచే అధికారం లేదని.. నిర్దిష్ట సమయంలోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.ఇక ప్రస్తుతం ఈ తీర్పు ప్రకారం.. కోర్టు నిజంగా అలాంటి టైమ్ లైన్లు విధించే అధికారాన్ని





కలిగి ఉందా?, గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయా? అనే అంశాలపై విస్తృత చర్చ జరిగింది. వాదనల సందర్భంగా కేంద్రం తరఫు న్యాయవాది.. ఇలాంటి సమయ పరిమితులు విధించడం రాజ్యాంగ సమతుల్యతను దెబ్బ తీయవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదించారు

# మెర్క్యూరీ ఈవీ టెక్‌కి "ముషక్ ఈవీ" తయారీకి అనుమతి







విభారే న్యూస్ నెట్వర్క్ హైదరాబాద్, ప్రతినిధి సెప్టెంబర్ 11, 2025: ప్రముఖ ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ మెర్క్యూరీ ఈవీ టెక్ లిమిటెడ్‌కి, బ్యాటరీతో నడిచే ఫోర్ వీలర్ గూడ్స్ వాహనం "ముషక్ ఈవీ" తయారీకి అధికారిక అనుమతి లభించింది. ఇది పూర్తిగా భారతదేశంలో తయారైన 'మేక్ ఇన్ ఇండియా' వాహనం. ఈ ముషక్ ఈవీ బాడీ బాగా మన్నికగా, కఠిన పరిస్థితుల్లోనూ సురక్షితంగా, నమ్మకంగా పనిచేసేలా తయారు చేశారు.ఈ వాహనం ప్రభుత్వ పథకాలకి అర్హత పొందింది. రాబోయే సబ్సిడీలు పొందేందుకు ఇది అర్హత గల ప్రాజెక్టు కావడంతో కంపెనీకి ఇది ఒక పెద్ద అవకాశంగా మారింది. మార్కెట్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని తీసుకువచ్చిన ఈ వాహనం, వ్యాపార విస్తరణకి దారితీస్తుందని మెర్క్యూరీ భావిస్తోంది.ఇటీవల గుజరాత్ చాంబర్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీ (జిసిసిఐ) మరియు కోరియా స్మార్ట్ ఈ-మొబిలిటీ అసోసియేషన్ తో కలిసి నిర్వహించిన సాంకేతిక సమావేశంలో, మెర్క్యూరీ ఈవీ టెక్ సంస్థ కూడా పాల్గొంది. అందులో మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జయేష్ ఠాకర్ మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ దర్శన్ షా హాజరయ్యారు.అలాగే కంపెనీ భవనగర్‌లో కొత్త షోరూం ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. మెర్క్యూరీ సంస్థ దేశవ్యాప్తంగా చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసి, ప్రజలకు అందుబాటులో, తక్కువ ఖర్చుతో, పర్యావరణహిత ఈవీలు అందించాలనే లక్ష్యంతో ముందుకెళ్తోంది.


ఆళ్ళగడ్డ ప్రజలకు శుభవార్త!
ఆవుల ఫుడ్ కాంప్లెక్స్



రాగి రొట్టె సద్ద రొట్టె జొన్న రొట్టె కారం రొట్టె
మా వద్ద స్వచ్ఛమైన, కల్తీలేని నాణ్యమైన జొన్నరొట్టె
రాగి రొట్టె, సద్ద రొట్టె, కారం రొట్టె లభించును.
ధర కేవలం 10/- మాత్రమే
కారం రొట్టె 15/- మాత్రమే
అన్ని రకముల శుభకార్యములకు ఆర్డర్లపై సప్లయ్ చేయబడును.
తప్పక విచ్చేయండి... ఆవుల ఫుడ్ కాంప్లెక్స్
ఆవుల విజయభాస్కర్‌రెడ్డి కాంప్లెక్స్ పైన,
4 రోడ్స్ సెంటర్, కోవెలకుంట్ల రోడ్డు, ఆళ్ళగడ్డ.
Cell : 8332889900 ప్రొ॥ ఆవుల విజయభాస్కర్ రెడ్డి అడ్వకేట్ ఆళ్ళగడ్డ.
ఉదయం 11-00 నుండి మధ్యాహ్నం 2-00 గం॥ వరకు
సాయంత్రం 6-30 నుండి రాత్రి 8-30 గం॥ వరకు
@ Padmasree Printers, Allagadda : 9951261617

# సంపాదకీయం

శుక్రవారం 12-09-2025

## భారత్ ను టార్గెట్ చేసి బాగుపడిన చరిత్రా.

అతిగా ఆశపడే ఆడది.. అతిగా ఆవేశపడే మగాడు సుఖపడినట్లు చరిత్రలోనే లేదు.. ఇది ఓ సినిమా డైలాగ్. అయితే ఈ డైలాగ్ ఇప్పుడు భారత్‌తో కయ్యానికి కాలుదువ్విన దేశాలకు వర్తిస్తుంది. భారత్‌ను దెబ్బతీయాలని, డ్యామేజ్ చేయాలని చూసిన ఏదేశమూ బాగుపడలేదు. భారత్‌ను విమర్శించిన దేశాలు ఒక్కొక్కటిగా రాజకీయ, ఆర్థిక సంక్షోభాల్లో కూరుకుపోతున్నాయనే చర్చ ఇటీవల ఊపందుకుంది. మాల్దీవులు, బంగ్లాదేశ్, శ్రీలంక, పాకిస్తాన్, మయన్మార్, కెనడా, నేపాల్ వంటి దేశాలు వివిధ సమస్యలతో సతమతమవుతున్నాయి. ట్రంప్ వ్యవహారశైలి కారణంగా అమెరికా కూడా భారత్‌తో ఘర్షణ పడుతోందని, రాబోయే రోజుల్లో అది సంక్షోభంలోకి జారుకుంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దక్షిణాసియా దేశాలైన మాల్దీవులు, బంగ్లాదేశ్, శ్రీలంక, పాకిస్తాన్, నేపాల్, మయన్మార్‌లు ఇటీవలి కాలంలో రాజకీయ, ఆర్థిక అస్థిరతలతో సతమతమవుతున్నాయి. ఈ దేశాలు భారత్‌తో సంబంధాలలో ఒడిదొడుకులను ఎదుర్కొన్నాయి, కొన్ని సందర్భాల్లో భారత్‌పై విమర్శలు గుప్పించాయి. ఈ సంక్షోభాల వెనుక ఆయా దేశాల అంతర్గత రాజకీయాలు, ఆర్థిక సమస్యలు, విదేశీ శక్తుల ప్రభావం కీలక పాత్ర పోషిస్తున్నాయి. 2023లో అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు 'ఇండియా ఔట్' నినాదంతో ఎన్నికల్లో గెలిచారు. భారత సైనిక ఉనికిని తొలగించాలని డిమాండ్ చేసిన ఆయన, చైనాతో సంబంధాలను బలోపేతం చేశారు. అయితే, 2024లో ఆర్థిక సంక్షోభం, పర్యాటక రంగంపై ఆధారపడిన ఆర్థిక వ్యవస్థలో ఒడిదొడుకులు మాల్దీవులను కుదిపాయి. దీంతో ముయిజ్జు భారత్‌తో సంబంధాలను మెరుగుపరచడానికి ప్రయత్నించారు, కానీ దేశంలో రాజకీయ అస్థిరత కొనసాగుతోంది. 2024లో షేక్ హసీనా ప్రభుత్వం పతనం, విద్యార్థుల నిరసనలు బంగ్లాదేశ్‌ను రాజకీయ అనిశ్చితిలోకి నెట్టాయి. హసీనా భారత్‌తో సన్నిహిత సంబంధాలను కలిగి ఉండగా, ఆమె పతనం తర్వాత బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ), ఇతర ఇస్లామిస్ట్ సమూహాలు చైనా, పాకిస్తాన్‌లతో సంబంధాలను బలపరిచే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ మార్పు భారత్‌కు భద్రతా సవాళ్లను, మైనారిటీ హిందువులపై దాడుల ఆందోళనను తెచ్చిపెట్టింది. 2022లో ఆర్థిక సంక్షోభం శ్రీలంకను అతలాకుతలం చేసింది. గోటబాయ రాజపక్సే ప్రభుత్వం పతనం, అనుర కుమార దిస్సానాయకే నాయకత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైంది. శ్రీలంక చైనాకు రుణబాధ్యతలు ఎక్కువగా ఉండగా, భారత్ 4 బిలియన్ డాలర్ల సహాయంతో ఆదుకుంది. దిస్సానాయకే భారత్‌తో సహకారాన్ని కొనసాగిస్తూ, చైనాతో సమతుల్యతను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. దీర్ఘకాలంగా భారత్‌తో శత్రుత్వం కలిగిన పాకిస్తాన్ ఆర్థిక, రాజకీయ సంక్షోభాలతో సతమతమవుతోంది. 2022లో ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వం పతనం, ఆర్థిక అస్థిరత, ఉగ్రవాద బెడద పాకిస్తాన్‌ను బలహీనపరిచాయి. భారత్‌పై విమర్శలు, కాశ్మీర్ విషయంలో ఘర్షణాత్మక వైఖరి కొనసాగుతున్నప్పటికీ, షాంఘై సహకార సంస్థ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ పాల్గొనడం, కర్తార్‌పూర్ కారిడార్ ఒప్పందం పునరుద్ధరణ వంటివి సంబంధాలలో కొంత మెరుగుదలకు సూచనలు. 2021లో సైనిక తిరుగుబాటు తర్వాత మయన్మార్ అంతర్యుద్ధంలో చిక్కుకుంది. దేశంలో 14% భూభాగం మాత్రమే జుంటా నియంత్రణలో ఉంది. ఈ అస్థిరత భారత్ ఈశాన్య సరిహద్దులలో ఉగ్రవాదం, మాదక ద్రవ్యాల రవాణా సమస్యలను తెచ్చిపెట్టింది. భారత్ మయన్మార్‌లోని తిరుగుబాటు గ్రూపులతో సంప్రదింపులు జరుపుతూ, దౌత్యపరమైన సమతుల్యతను కాపాడుతోంది. 2025లో సోషల్ మీడియా నిషేధం నేపథ్యంలో జెన్%-%జెడ్ నిరసనలు నేపాల్‌లో ప్రధాని కేపీ. శర్మ ఓలి రాజీనామాకు దారితీశాయి. ఓలి చైనాతో సంబంధాలను బలోపేతం చేస్తూ, బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ ఒప్పందాలపై సంతకం చేశారు, ఇది భారత్‌తో సంబంధాలలో ఒత్తిడిని తెచ్చింది. భారత్ ఈ పరిణామాలను దౌత్యపరంగా ఎదుర్కొంటూ, నేపాల్‌తో ఆర్థిక, సాంస్కృతిక సహకారాన్ని కొనసాగిస్తోంది. అమెరికా, భారత్‌తో సంబంధాలలో ఇటీవల కొన్ని ఒడిదొడుకులను ఎదుర్కొంటోంది. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ పాకిస్తాన్‌లోని నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌పై దాడి చేయడం అమెరికా రహస్య సైనిక కార్యకలాపాలను బహిర్గతం చేసిందనే ఆరోపణలు ఉన్నాయి. దీని ప్రతీకారంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై 25% అదనపు సుంకాలను విధించారని, ఆర్థిక ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని చర్చ జరుగుతోంది. అయితే, అమెరికా రాబోయే రోజుల్లో సంక్షోభంలోకి జారుకుంటుందనే వాదనకు స్పష్టమైన ఆధారాలు లేవు. అమెరికా ఆర్థిక వ్యవస్థ బలంగా ఉన్నప్పటికీ, భారత్‌తో వాణిజ్య ఉద్రిక్తతలు, దక్షిణాసియాలో చైనా ప్రభావం పెరుగుదల వంటి అంశాలు దాని విదేశాంగ విధానంపై ఒత్తిడిని తెచ్చే అవకాశం ఉంది. భారత్ తన పొరుగు దేశాలతో 'నైబర్‌హుడ్ ఫస్ట్' విధానాన్ని కొనసాగిస్తోంది. బంగ్లాదేశ్‌కు 8 బిలియన్ డాలర్లు, శ్రీలంకకు సాంస్కృతిక సహకారం ద్వారా భారత్ తన ప్రభావాన్ని కాపాడుకుంటోంది. చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ ద్వారా ఈ దేశాల్లో పెట్టుబడులను పెంచుతుండగా, భారత్ బిమ్‌స్టెక్, బీబీఐఎన్ వంటి సబ్%-%రీజినల్ సహకార వేదికల ద్వారా చైనా ప్రభావాన్ని సమతుల్యం చేస్తోంది. అమెరికాతో సంబంధాలను దృష్టిలో ఉంచుకుని, భారత్ క్వాడ్ (అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా) వంటి భాగస్వామ్యాల ద్వారా దక్షిణాసియాలో స్థిరత్వాన్ని పెంపొందించే ప్రయత్నం చేస్తోంది.

## పోలీసులు మారకపోతే మంథని నుంచే ప్రళయం మొదలవుతుంది

**-నేపాల్ ప్రభుత్వం ఆంక్షలు పెడితే ఏం జరుగుతుందో గమనించాలే**
**-మంథనిలో నేపాల్ పరిస్థితి పునరావృతం కాకుండా పోలీసులు మారాలి**
**-పోలీసులకు ఉద్యోగాలు ఇచ్చింది బారత రాజ్యాంగమని గుర్తించాలే**
**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

మంథని సెప్టెంబర్ 11, (న్యూస్ పల్స్)రాజకీయ పార్టీలను, ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులను సోషల్ మీడియా ద్వారా ప్రశ్నించే హక్కు ఉందని హైకోర్టు తీర్పు ఇచ్చిన క్రమంలో మంథని నియోజకవర్గంలో పోలీసులు మారక పోతే మంథని నుంచే ప్రళయం మొదలు అవుతుందనిమంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హెచ్చరించారు. గురువారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పుట్ట మధూకర్ మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో పోలీసుల అరాచకాలు పెరిగిపోతున్నాయని,దుద్దిళ్ల కుటుంబానికి ఎప్పుడు పదవులు వస్తే అప్పుడు వాళ్ల నిజస్వరూపాలను చూపించడం పరిపాటిగా మారిందన్నారు. పోలీసుల్లో ఎస్సీలు, బీసీలు ఉన్నారని, వాళ్లను వాడుకుని కరివేపాకులా పడేయడం ఖాయమన్నారు. . రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీప్రభుత్వం అధికారంలోకి వచ్చి 21నెలలు గడుస్తున్నా 420హామీలకు మానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా ఉన్న మంథని ఎమ్మెల్యే యూత్,మహిళా రైతు డిక్లరేషన్‌ల గురించి ఆలోచన చేయడం లేదన్నారు. వృద్ధులు వికలాంగుల పింఛన్ పెంపు కోసంఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. అయితే సోషల్ మీడియా విషయంలో పోలీసులు, ప్రభుత్వం అత్యుత్సాహం చూపిస్తోందని, ఇప్పటికే అనేక మందిపై కేసులు నమోదు చేశారన్నారు. ఇలాంటిదే నేపాల్‌లో యువత మా ఆకలి తీర్చాలని ఆలోచనచేయడం లేదని, మా ఆశీస్సులతో విలాసాలు గడుపుతున్నారని సోషల్ మీడియాలో పోస్టులు పెడితే అది జీర్ణించుకోలేని ప్రభుత్వం ఆంక్షలు పెట్టిందని, కానీ ప్రస్తుతం అక్కడ ఎలాంటి పరిస్థితులను ప్రభుత్వం ఎదుర్కొంటుందో మనం చూస్తూనే ఉన్నామనిఅన్నారు. అలాంటి పరిస్థితి మంథనిలో పునరావృతకాకుండా పోలీసులు, ప్రభుత్వం, ముఖ్యంగా మంథని ఎమ్మెల్యే కళ్లు తెరువాలన్నారు. ప్రస్తుతం 21నెలలు గడిచినా ఈప్రాంతంలో 21కార్యక్రమాలు చేయలేదని, 21మందికి ఉద్యోగాలు ఇప్పించలేదనివిమర్శించారు.అయితే సోషల్ మీడియాలో పోస్టులు పెడితే అక్రమ కేసులు పెడుతున్నారని, నల్లబాలు అలియాస్ శశిధర్ అనే వ్యక్తి ప్రభుత్వంపై కాంగ్రెస్ పాలన రాష్ట్రానికి చీడపురుగులాంటిదని వ్యాఖ్యానిస్తే అతనిపై కేసులు పెట్టి అరాచకం చేసిండ్లనితెలిపారు. ఈ విషయంలో హైకోర్డు ఆ కేసును కొట్టివేస్తూ తీర్పు ఇచ్చిందని, తొమ్మిది రాష్ట్రాల్లో కేసులను పరిశీలిస్తే కేసులన్నీ కానిస్టేబుళ్లు ఎఫ్ఐఆర్ చేస్తున్నారని తేలిందని ఇది అవమానకరమని హైకోర్డు వెల్లడించిందన్నారు. అంతేకాకుండా ఎవరిమీదనైతేఆరోపణలు చేస్తరో ఆ వ్యక్తి స్వయంగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పిందన్నారు. హైకోర్డు తీర్పు వెలువరించిన క్రమంలో మంథని పోలీసుల్లో మార్పు రావాలన్నారు. బారత రాజ్యాంగం మాత్రమే మీకు ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమోరేవంత్‌రెడ్డో దుద్దిళ్ల శ్రీధర్‌బాబో మీకు ఉద్యోగాలు ఇవ్వలేదని విషయాన్ని గుర్తించాలన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆనాడు గొప్పగా ఆలోచన చేసి రాజ్యాంగం రాసి ఉండకపోతే ఈనాడు కాంగ్రెస్ పార్టీ ఆస్తులు,భూములు చదువు ఉన్నవాళ్లకే ఓటు హక్కుఇచ్చేదన్నారు. నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే వాళ్లకు ఒక్కశాతం కూడా మంథని ఎమ్మెల్యే పని చేయలేదని ఆయన విమర్శించారు. నాయకులపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తే మంచి పదవులు వస్తాయే కానీ పోలీసులుజైలుకు పోతే వాళ్ల కుటుంబాలు రోడ్డున పడుతాయనే విషయాన్ని గమనించాలన్నారు. ఈనాడు యూరియా కోసం రైతులు నానా తంటాలు పడుతున్నారని, యూరియా బస్తాలను కాంగ్రెస్ నాయకులకు ఇచ్చి రైతులను గోసపెడుతున్న దుద్దిళ్లపై కేసుపెట్టాలన్నారు.ఆనాడు ఆడవాళ్ల మీటింగ్‌లకు పోయి బెల్ట్‌షాపులు బంద్ చేయిస్తం, 500బోనస్ ఇస్తమని, అవసరమైతే సోనియమ్మదగ్గరకు పోతామని గొప్పలు చెప్పుకున్నారని, వాటిని అమలు చేయడంపై దృష్టిపెట్టాలని హితవు పలికారు. ఈసమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు యెగోళపు శంకర్ గౌడ్,తగరపు శంకర్ లాల్, మాచిడి సత్యనారాయణ గౌడ్, కనవేన శ్రీనివాస్ యాదవ్,గోబ్బూరి వంశీ, మంథని లక్ష్మన్,వేల్పుల గట్టయ్య, అసిఫ్ ఖాన్,జవేద్, మబ్బు నాగరాజు లతో పాటు పలువురు పాల్గొన్నారు

## సింగరేణి మండలంలో మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ పర్యటన



కారేపల్లి, సెప్టెంబర్ 11 : ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ పరిధిలోని సింగరేణి మండలంలో మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ గురువారం విస్తృతంగా పర్యటించారు. ముందుగా కొత్తూరు తండా గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు మాలోత్ సఖ్య తల్లి మాలోత్ కోమటి సంతాప సభకు హాజరై ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మొట్లగూడెం గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ గడపర్తి శ్రీను ఇటీవల మృతి చెందగా అతని ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం బాజుమల్లాయిగూడెం గ్రామానికి చెందిన నున్నా కాంతయ్య పక్షవాతానికి గురై అనారోగ్యంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా అక్కడికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.చీమలపాడు గ్రామానికి చెందిన కట్టెకోల రాంబాయి సంతాప సభకు హాజరై మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ ధరవత్ మంగిలాల్, మాజీ సర్పంచులు మాలోత్ కిశోర్, బాణోత్ శంకర్, నాయకులు అజ్మీర వీరన్న, ఆజ్మీరా బిక్కు లాల్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడొత్ నరేశ్, కాంగ్రెస్ పార్టీ కారేపల్లి టౌన్ ప్రెసిడెంట్ పొలగాని శ్రీనివాస్, సీపీఎం మండల కార్యదర్శి నరేంద్ర, స్థానిక నాయకులు , పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు అండగా ఉంటాం : జూలూరు శ్రీనివాసులు

చండూరు, సెప్టెంబర్ 11 : చేనేత కార్మికులకు ఎల్లప్పుడు అండగా నిలుస్తానని, కష్టాల్లో ఉన్నవారికి తన వంతు సహాయం చేస్తూనే ఉంటానని చండూరు చేనేత సహకార సంఘం అధ్యక్షుడు జూలూరు శ్రీనివాసులు అన్నారు. చండూరుకు చెందిన చేనేత కార్మికుడు చిలుకూరి మల్లేష్ ఇటీవల మృతి చెందగా గురువారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పథకాలను అందజేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.అలాగే నిరుపేద కుటుంబానికి చెందిన నల్ల పార్వతమ్మ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం, నిత్యవసరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు రాపోలు వెంకటేశం, చేనేత పరిరక్షణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్ రాపోలు ప్రభాకర్, సహకార సంఘం డైరెక్టర్ చిట్టిపోలు వెంకటేశం, సిపిఎస్ ఉపాధ్యక్షుడు ఏలె శ్రీనివాస్, ఏలే శేఖర్ పాల్గొన్నారు.



## రాజకీయంగా లక్ష్యం చేసుకునేందుకు సోషల్ మీడియాలో పెయిడ్ క్యాంపెయిన్ : నితిన్ గడ్కరీ..




న్యూఢిల్లీ: బ్లెండింగ్ పెట్రోల్‌కు వ్యతిరేకంగా తనను రాజకీయంగా లక్ష్యం చేసుకునేందుకు సోషల్ మీడియాలో పెయిడ్ క్యాంపెయిన్ నడుస్తుందని కేంద్ర రవాణా, రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆరోపించారు. ఆటోమొబైల్ తయారీదారుల సంఘం వార్షిక సమావేశంలో కేంద్రమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ20 బ్లెండింగ్ పెట్రోల్ విమర్శలపై నితిన్ గడ్కరీ ఎదురుదాడి చేశారు. పెట్రోల్‌లో ఇథనాల్ బ్లెండింగ్‌పై అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. ఆటోమొబైల్ తయారీదారులు, ఆటోమోటివ్ రీసెర్చ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఏఆర్ఏఐ) వంటి సంస్థలు పెట్రోల్‌లో ఇథనాల్ బ్లెండింగ్‌పై తమ పరిశోధనలను పంచుకున్నాయని గడ్కరీ తెలిపారు.'మా పరిశ్రమ పనిచేసే విధానం తరహాలోనే రాజకీయాలు కూడా పనిచేస్తాయి. సోషల్ మీడియా పెయిడ్ క్యాంపెయిన్ జరుగుతోంది. ఇది నన్ను రాజకీయంగా లక్ష్యంగా చేసుకునేందుకే. దాంట్లో ఎలాంటి వాస్తవం లేదు. ప్రతీది స్పష్టంగా ఉంది. ఇథనాల్ మిశ్రమం అనేది దిగుమతికి ప్రత్యామ్నాయం. కాలుష్య రహితమైంది. స్వదేశీ' అని గడ్కరీ తెలిపారు. భారత్ శిలాజ ఇంధనాల దిగుమతిపై భారీ మొత్తాన్ని ఖర్చు చేస్తుందని గడ్కరీ తెలిపారు. శిలాజ ఇంధన దిగుమతులను తగ్గించడానికి, ఆదా చేసిన మొత్తాన్ని భారత ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడి పెట్టడానికి ప్రయత్నించడం మంచి చర్య కాదా? అని ఆయన ప్రశ్నించారు. 'మక్కజొన్న నుంచి ఇథనాల్‌ను తయారు చేస్తాం. ఈ చర్య రైతులకు రూ.45వేల కోట్ల ప్రయోజనం చేకూర్చింది' అని పేర్కొన్నారు.

## అర్వపల్లిలో యూరియా కోసం రైతుల ధర్నా



అర్వపల్లి, సెప్టెంబర్ 11 : యూరియా కోసం రైతులు ఇక్కట్లు కొనసాగుతూనే ఉన్నాయి. పీఏసీఎస్, రైతు వేదికల వద్ద రైతులు క్యూలైన్లలో నిలబడి యూరియా,టోకెన్ల కోసం బారులు తీరుతున్నారు. నాట్లు పెట్టి రెండు నెలలు దాటినా యూరియా దొరకక పోవడంతో గురువారం అర్వపల్లి పీఏసీఎస్‌కు ముందు జనగామ -సూర్యాపేట జాతీయ రహదారిపై యూరియా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అన్నదాతలు ధర్నాకు దిగారు. దీంతో భారీగా వాహనాలు రోడ్డుపై నిలిచిపోయాయి. ఒక్కో రైతుకు కనీసం 10 బస్తాల యూరియా అవసరం ఉంటే ఒకొక్క బస్తా ఇస్తే ఎలా అని రైతులు అధికారులను నిలదీశారు.పోలీసులు రంగప్రవేశం చేసి రైతులకు నచ్చజెప్పడంతో ధర్నాను విరమించారు. ధర్నాకు సిపిఎం పార్టీ మద్దతు తెలికింది. శుక్రవారం ఇచ్చే యూరియా కోసం ఒక రోజు ముందే గురువారం రోజు టోకెన్ల కోసం పీఏసీఎస్ ముందు రైతులు భారీగా బారులు తీరారు. టోకెన్ల విషయంలో కొంతమంది మహిళా రైతుల మధ్య తోపులాట జరిగింది. అలాగే తిమ్మాపురం రైతు వేదికలో 270 యూరియా బస్తాలు ఉండగా దాదాపు 500 మంది రైతులు భారీ క్యూ లైన్‌లో నిలబడ్డారు.

## మెదక్ జిల్లాను ముంచెత్తిన వాన.. మూడున్నర గంటల్లో 13 సెం.మీ. వర్షపాతం నమోదు

హైదరాబాద్ : మెదక్ జిల్లాను కుండపోత వర్షం ముంచెత్తింది. ఎడతెరిపి లేకుండా మూడున్నర గంటల పాటు కురిసిన భారీ వర్షానికి మెదక్ జిల్లా జలమయమైంది. రహదారులతో పాటు లోతట్టు ప్రాంతాలన్నీ వరద నీటితో నిండిపోయాయి. మూడున్నర గంటల వ్యవధిలో 13 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ



అధికారులు వెల్లడించారు. రాజీపల్లిలో 9.2, పాతూరులో 8 సెం.మీ. వర్షపాతం నమోదైంది. ఇక మెదక్ పట్టణంలోని లోతట్టు ప్రాంతాలతో పాటు పలు ఇండ్లు, వ్యాపార సముదాయాల్లోకి కూడా భారీగా వరద నీరు వచ్చి చేరింది. గాంధీనగర్, సాయినగర్, వెంకట్రావ్ నగర్, పతేనహర్ కాలనీలు జలమయం అయ్యాయి. దుకాణ సముదాయాల ముందు భారీగా వరద నీరు నిలిచిపోవడంతో.. అక్కడ పార్కింగ్ చేసిన వాహనాలు నీట మునిగాయి.భారీగా వరద నీరు రహదారులపై నిలిచిపోవడంతో మెదక్ రాందాస్ కూడలి వద్ద డివైడర్‌ను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. వరద నీరును బయటకు వదిలారు. మెదక్‌లోని బాలికల జూనియర్ కాలేజీలోకి వరద నీరు రాగా, లెక్చరర్ల సహాయంతో బాలికలు సురక్షితంగా బయటపడ్డారు. ఇక హైదరాబాద్ ? మెదక్ ప్రధాన రహదారిపై భారీగా వరద నీరు నిలిచిపోవడంతో చెరువును తలపిస్తోంది. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

# హోరెత్తిన జనం

## కూటమి నేతల్లో ఆనందోత్సాహాలు
## ఆయువుపట్టుపై టీడీపీ గురి

అనంతపురం, సెప్టెంబర్ 11, రాయలసీమపైనే కూటమి ప్రభుత్వం ఎక్కువ ఫోకస్ పెట్టినట్లు కనిపిస్తుంది. సీమలో తమ పట్టును నిలుపుకోవాలన్న ప్రయత్నం కనపడుతుంది. మొన్నటి ఎన్నికల్లో రాయలసీమలో కూటమి సక్సెస్ అయ్యింది. వచ్చే ఎన్నికల వరకు దానిని నిలుపుకోవాలని చూస్తోంది కూటమి. అందుకే ప్రతి కార్యక్రమం ఇకనుంచి రాయలసీమ నుంచి ప్రారంభించాలని నిర్ణయించింది. టిడిపి తో పాటు జనసేన, బిజెపి సైతం రాయలసీమ పైనే ఫోకస్ పెట్టాలని స్ట్రాంగ్ గా డిసైడ్ అయ్యాయి. తద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అస్థిరపరిచి.. ఓటు బ్యాంకు ను మూడు పార్టీలు పొంది.. కూటమి ద్వారా లబ్ధి పొందాలన్నది ప్లాన్ గా తెలుస్తోంది. అందుకే ఈరోజు 'సూపర్ సిక్స్- సూపర్ హిట్' సభను అనంతపురంలో ఏర్పాటు ఏర్పాటు చేసినట్లు స్పష్టమవుతోంది. రాయలసీమలో 52 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అటువంటి చోట మొన్నటి ఎన్నికల్లో 45 స్థానాలను సాధించింది కూటమి. టిడిపికి 41, బిజెపికి నాలుగు, జనసేనకు ఒక స్థానం వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేవలం ఏడు స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. వచ్చే ఎన్నికల్లో కూడా ఆ 45 సీట్లను గెలుచుకోవడమే లక్ష్యంగా.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పుంజుకోనివ్వకుండా గట్టి వ్యూహంతో ముందుకు వెళ్తోంది కూటమి. వరుస కార్యక్రమాలతో పక్కా స్కెచ్ వేసుకుంటూ ముందుకు సాగుతోందితెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా కడపలో మహానాడు నిర్వహించింది. టిడిపి ఆవిర్భావం తర్వాత కడపలో మహానాడు ఎప్పుడు ఏర్పాటు చేయలేదు. అటువంటిది కూటమి గెలుపుతో ఊపు మీద ఉన్న టిడిపి మొన్న వేసవిలో మహానాడు నిర్వహించి సత్తా చాటింది. తరువాత పట్టుబట్టి మరి జగన్ సొంత అసెంబ్లీ నియోజకవర్గంలోని పులివెందుల, తరువాత ఒంటిమిట్ట జడ్పిటిసి సీట్లలో గెలిచి చూపించింది. ఇక పవన్ సైతం వరుసగా రాయలసీమలోనే టూర్లు ప్లాన్ చేస్తున్నారు. చివరికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపికైన మాధవ్ సైతం ప్రతి కార్యక్రమం రాయలసీమ నుండే మొదలు పెడుతున్నారు. వైసిపి ఓటు బ్యాంకు పై గురి పెట్టారని స్పష్టమవుతోంది.సీఎం చంద్రబాబు బహు వ్యూహంతో ముందుకు సాగుతున్నారు రాయలసీమ విషయంలో. ఒకవైపు పార్టీ పరంగా కార్యక్రమాలు చేపడుతూనే.. ప్రభుత్వపరంగా సీమలో ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు చేపట్టాలని చూస్తున్నారు. నామినేటెడ్ పదవుల్లో సైతం రాయలసీమకు 30 శాతం కేటాయించారు. హింద్రీ నీవా ద్వారా కుప్పంకు నీళ్లు తెప్పించారు. కడపలో ఉక్కు ప్రాజెక్టు పనులను ప్రారంభించారు. రాయలసీమలో ఎక్స్ప్రెస్ హైవేల నిర్మాణ పనులను వేగవంతం చేశారు. అమరావతి రాజధాని తో పాటు పోలవరం ను పూర్తిచేసే పనిలో పడ్డారు. అన్నింటికీ మించి రాయలసీమలో అభివృద్ధి జాడలు చూపించాలని చూస్తున్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కృత నిశ్చయంతో ఉన్నారురాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాలైన చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో వైసీపీకి గతంలో పట్టు ఉండేది. 2019 ఎన్నికల్లో కేవలం ఈ నాలుగు జిల్లాల్లో టీడీపీ మూడు స్థానాలను మాత్రమే గెలుచుకోగలిగింది.. అయితే 2024 లో జరిగిన ఎన్నికల్లో రాయలసీమలో సీన్ రివర్స్ అయింది. రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో వైసీపీకి ఐదు స్థానాలు వచ్చేసరికి గగనమయింది. చిత్తూరు జిల్లాలో రెండు, కడప జిల్లాలో మూడు స్థానాలను మాత్రమే గెలుచుకోగలిగింది. కర్నూలు, అనంతపురం జిల్లాల్లో జీరో స్థానాలకు మాత్రమే పరిమితమయింది. జగన్ సొంత జిల్లా కడపలో పది స్థానాలు ఉంటే అందులో ఏడు స్థానాల్లో కూటమి గెలుచుకోగలిగింది. రెడ్డి సామాజికవర్గం ప్రాబల్యం, ఆధిపత్యం ఉన్న చోట కూటమి పార్టీలు జెండాను ఎగురవేయగలిగాయి. అయితే ఇదే పట్టును కొనసాగించాలని కూటమి ప్రభుత్వం భావిస్తుంది. అందుకే తరచూ రాయలసీమ జిల్లాల్లో ఇటు చంద్రబాబు నాయుడు, అటు నారా లోకేశ్ లు పర్యటిస్తూ పార్టీ క్యాడర్ లోనూ, నేతల్లోనూ జోష్ తెప్పిస్తున్నారు.. మరొకవైపు కూటమి పార్టీలకి కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర జిల్లాల్లో మొదటి నుంచి గట్టి పట్టు ఉండటంతో పాటు వైసీపీకి తగిన బలం లేదని భావిస్తున్న కూటమినేతలు రాయలసీమలో వైసీపీ పుంజుకునే అవకాశముందని భావించి ఎక్కువగా ఆ జిల్లాల్లోనే పర్యటిస్తున్నారు. తిరుపతి, కర్నూలు, నంద్యాల, కడప జిల్లాల్లో తరచూ పవన్ కల్యాణ్ తో పాటు బీజేపీ అధ్యక్షుడు మాధవ్ కూడా పర్యటిస్తున్నారు. ఇప్పుడు ఈరోజు భారీ బహిరంగ సభ పేరుతో రాయలసీమను టార్గెట్ చేస్తూ సభను ఏర్పాటు చేసింది. ఈ సభకు రెండు లక్షల మందిని జనాన్ని సమీకరించారు. ఈ సభకు మూడు పార్టీల అగ్రనేతలు హాజరై తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏమేం అభివృద్ధి పనులు చేశామో.. ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసిన విధానాన్ని వివరించి ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు.

## 916 కోట్లతో దగదర్తి విమానశ్రయానికి గ్రీన్ సిగ్నల్



నెల్లూరు సెప్టెంబర్ 11, కూటమి ప్రభుత్వం ఏపీలో విమానాశ్రయాల అభివృద్ధికి చర్యలు చేపట్టింది. పలు నగరాలకు ఎయిర్ పోర్ట్ కనెక్టివిటీతో తమ ప్రాంతం నుంచే విమాన ప్రయాణికులు రాకపోకలు పెరిగేలా చూస్తోంది. ఈ క్రమంలో నెల్లూరు జిల్లా దగదర్తిలో నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం మొదటి దశ పనులను రూ.916 కోట్ల వ్యయంతో చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టును %ుూూ% (పబ్లిక్- ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) మోడల్‌లో చేపట్టనున్నారు. రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (ఏపీఏడీసీఎల్) దీనిని నిర్వహించనుంది. ప్రస్తుతం నిర్మాణ సంస్థ ఎంపిక కోసం ఏపీఏడీసీఎల్ అంతర్జాతీయ టెండర్‌ను ఆహ్వానించింది. అక్టోబర్ 10న ప్రీ-బిడ్ కాన్ఫరెన్స్ నిర్వహించనుండగా.. బిడ్లు దాఖలుకు నవంబర్ 3 వరకు అవకాశం ఇచ్చింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో విమాన సేవలను అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ విమానాశ్రయం నిర్మాణం చేపడుతోంది. పారిశ్రామిక, పర్యాటక కార్యకలాపాలు పెరుగుతున్నందున దగదర్తి విమానాశ్రయం నుంచి ప్రయాణికుల రాకపోకలతో పాటు సరుకు రవాణా విస్తృతంగా పెరుగుతాయని ఏపీఏడీసీఎల్ అంచనా వేసింది. నెల్లూరులోని దగదర్తి విమానాశ్రయం అందుబాటులోకి వస్తే కడప, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు ప్రయోజనం కలుగుతుందని ఏపీఏడీసీఎల్ భావిస్తోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి విమానాశ్రయ నిర్మాణ సంస్థతో ప్రభుత్వం 45 ఏళ్ల పాటు అమలులో ఉండే రాయితీ ఒప్పందాన్ని కుదుర్చుకోనుంది. ప్రతి 15 సంవత్సరాలను ఓ దశ కింద తీసుకుని.. దశల వారీగా ప్రణాళిక రూపొందించారు. మొదటి దశలో డిమాండ్ తక్కువగా ఉండగా, రెండో దశలో డిమాండ్ పెరిగి, మూడో దశలో గరిష్ట స్థాయికి చేరుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. భవిష్యత్‌లో ప్రయాణికుల సంఖ్యతో పాటు కార్గో సేవలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నారు. ప్రారంభ దశలో ఎయిర్‌బస్ %ూ-320/ూ%-321 తరహా మీడియం సైజు విమానాలు నడిపాలని నిర్ణయించారు. ప్రస్తుతానికి దగదర్తి విమానాశ్రయంలో ఒకే ఒక రన్‌వే నిర్మించనున్నారు. దగదర్తిలో విమానాశ్రయం నిర్మాణానికి సంబంధించి అనుమతుల విషయంలో ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంది. 2016లో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రతిపాదించడంతో పాటు 1,300 ఎకరాల భూమిని సేకరించింది. కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి ప్రాథమిక అనుమతులు తీసుకుంది. అలాగే రక్షణ, హోంశాఖల అనుమతుల కోసం దరఖాస్తు చేసింది. 2017లోనే పర్యావరణ, అటవీ అనుమతులు లభించాయి. టర్బో కన్సార్షియం ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు నిర్మాణ బాధ్యత అప్పగించగా, 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆ సంస్థ ఒప్పందం నుంచి తప్పుకుంది. తరువాత ఆ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పక్కన పెట్టి, తెట్టు (ప్రకాశం జిల్లా) వద్ద కొత్త విమానాశ్రయ నిర్మాణానికి ప్రతిపాదనలు చేసింది. గత ఏడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దగదర్తి విమానాశ్రయ నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి.

# అసెంబ్లీకి రండి తేల్చుకుందాం...

విజయవాడ, సెప్టెంబర్ 11,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు కౌంటర్ ఇచ్చారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభలో ఆయన మాట్లాడారు. మెడికల్ కళాశాల అంటే తెలియని నాయకులు కూడా వాటి గురించి మాట్లాడుతున్నాడని జగన్ పై అన్నారు. దమ్ముంటే అసెంబ్లీకి రావాలని చంద్రబాబు నాయుడు సవాల్ విసిరారు. బయట కూర్చుని రప్పా రప్పా అంటూ సరిపోదంటూ ఆయన హెచ్చరించారు. అసెంబ్లీలో మెడికల్ కళాశాలల అంశంపై చర్చకు రావాలని సవాల్ విసిరారు.భూమి ఇవ్వగానే అది మెడికల్ కాలేజీ అయిపోదని, 17 మెడికల్ కాలేజీలు ఉంటే.. ఒక్కటే పూర్తయ్యిందని చంద్రబాబు అన్నారు. గత పాలకులు మెడికల్ కాలేజీలకు పునాదులేసి వదిలేశారన్న ఆయన అందుకే తమ హయాంలో పీపీపీ విధానం తీసుకొచ్చామని తెలిపారు. మెడికల్ కాలేజీలపై అసెంబ్లీలో చర్చకు రావాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఘనత తమదేనని చంద్రబాబు చెప్పారు. వైసీపీ ఉనికి కోల్పోతోందన్న చంద్రబాబు వైసీపీ ఆఫీసులు మూసేసి సోషల్ మీడియా ప్రచారం చేస్తోందని తెలిపారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది ప్రజలు..తామ కాదని అన్నారు.వైసీపీ నేతలకు అసెంబ్లీకి వచ్చి చర్చించే దమ్ముందా అని సవాల్ విసిరారు. అసెంబ్లీకిరాకుండా రప్పారప్పా అంటూ రంకెలేస్తున్నారన్నారు. ఇక్కడ ఉన్నది సీబీఎన్, పవన్ కల్యాణ్ అని బెదిరింపులకు భయపడబోమని చంద్రబాబు అన్నారు. ఒంటిమిట్ట, పులివెందులలో ప్రజలు మీ బెండు తీశారన్న చంద్రబాబు నాయుడు హింసా రాజకీయాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. సూపర్ సిక్స్- సూపర్ హిట్ విజయోవత్సవ సభకు అశేషంగా వచ్చిన తరలి వచ్చిన మూడు పార్టీల శ్రేణులకు, ప్రజలకు, మహిళలకు ధన్యవాదాలు తెలిపారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యేందుకు అండగా నిలిచిన అన్నదాతకు, స్త్రీశక్తులకు, యువకిషోరాలకు వందనం అన్న చంద్రబాబు ఈ సభ రాజకీయాల కోసం, ఎన్నికల కోసం ఓట్ల కోసం కాదు. 15 నెలల పాలనలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని చెప్పడానికే ఈ సభ అని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను- సూపర్ హిట్ చేశారని చెప్పడానికే ఈ విజయోత్సవ సభ నిర్వహించామని చెప్పారుజనంలోనే తేల్చుకుంటామంటున్న జగన్‌వైసీపీ అధినేత జగన్ ఈ నెల 18వ తేదీ నుంచి జరగనున్న ఆంధ్రప్రదేవ్ శాసనసభ సమావేశాలకు హాజరు అయ్యే అవకాశం కనిపించడం లేదు. ఆయన మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలు దీనికి అద్దం పడుతున్నాయి. అవసరమైతే తనపై అనర్హత వేటు వేసి పులివెందులకు ఉపఎన్నిక వచ్చినా పరవాలేదన్న ధోరణి ఆయనలో కనిపించింది. తాను మాత్రం ప్రతిపక్ష హోదా ఇవ్వకుంటే శాసనసభకు వచ్చినా ప్రయోజనం ఉండదని, ప్రజా సమస్యలపై ప్రస్తావించడానికి అవసరమైన తగిన సమయం తనకు దొరకదని కూడా ఆయన అన్నారు ప్రతిపక్ష నేత హోదా ఇస్తే ప్రజల సమస్యలపై శాసనసభలో ప్రస్తావించడానికి తగిన సమయం దొరుకుతుందని వైఎస్ జగన్ తెలిపారు. ప్రతిపక్ష హోదా ఇస్తే శాసనసభ పక్ష నేతకు సమానంగా సమయాన్ని ప్రతిపక్ష నేతకు స్పీకర్ సమయం ఇవ్వాల్సి వస్తుందని జగన్ అభిప్రాయపడ్డారు. అందుకే తనకు ప్రతిపక్ష హోదా అడుగుతున్నప్పటికీ ఇవ్వకపోవడానికి అదే కారణమి అన్నారు. వైసీపీని ప్రతిపక్షంగా కూడా గుర్తించడం లేదన్నారు. ఒక్కొక్క ఎమ్మెల్యేకు ఐదు నిమిషాల సమయం మాత్రమే ఇస్తామని చెబుతున్నారని అన్నారు.. దీంతో వైఎస్ జగన్ రానున్న శాసనసభ సమావేశాలకు హాజరు అయ్యేందుకు సుముఖంగా లేరని అర్థమవుతుంది. ఆరోజుల్లో అసెంబ్లీకి చంద్రబాబు రాకపోయినా ఏం చేయలేరన్నారు. ఏం చేయదలచుకున్నా ఈ మూడేళ్లు మాత్రమే చేయగలగరని, తర్వాత మాత్రం ఏమి చేస్తారని ప్రశ్నించారు. తాను కూడా నేరుగా ప్రజాందోళనలో పాల్గొంటానని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మెడికల్ కళాశాలలను ప్రయివేటీకరించకుండా ఆందోళనలకు దిగుతామని తెలిపారు. రాష్ట్ర శ్రేయస్సుకోరే అన్ని రాజకీయ పార్టీలు కలసి రావాలని జగన్ పిలుపు నివ్వడంతో ఇక జగన్ నేరుగా రంగంలోకి దిగుతానని, ఉప ఎన్నికలకు తాను భయపడే ప్రసక్తి లేదని చెప్పకనే చెప్పారు.

## 250 రూపాయిలతో వైజాగ్ టూర్

విశాఖపట్టణం, సెప్టెంబర్ 11, శాఖను సందర్శించాలనుకునేవారికి అదిరిపోయే వార్త. వైజాగ్‌లో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం డబుల్ డెక్కర్ బస్సులను అందుబాటులోకి తెచ్చింది. సీఎం చంద్రబాబు ఇటీవల రెండు డబుల్ డెక్కర్ బస్సులను ప్రారంభించారు. ఈ బస్సులలో పెద్దలు రూ.250, పిల్లలు రూ.100 చెల్లిస్తే 24 గంటలు చెల్లేలా టికెట్ ఇస్తారు. దీని సాయంతో నగరంలోని పర్యాటక ప్రాంతాలను అద్దాల బస్సులో చూస్తూ చుట్టేసే వీలుంది.సాగర తీరం విశాఖపట్నం సందర్శనకు నిత్యం ఎంతోమంది పర్యాటకులు తరలి వస్తుంటారు. చారిత్రక ప్రదేశాల నుంచి ప్రకృతి సౌందర్యాల వరకూ విశాఖ కేరాఫ్ అడ్రస్. సింహాచలం వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలు కూడా ఉండటంతో.. భక్తులు కూడా విశాఖకు క్యూ కడుతుంటారు. ఇక సమీపంలోనే అరకు ఉండటంతో ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడకు విచ్చేస్తుంటారు. వర్షాకాలంలో అరకు లోయ కొత్త అందాలు సంతరించుకుంటూ ఉంటుంది. దీంతో పర్యాటకుల తాకిడి మరింత అధికంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో విశాఖ వచ్చే సందర్శకులకు ప్రత్యేక థ్రిల్ పంచేందుకు, అలాగే విశాఖలో పర్యాటక రంగం అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే విశాఖలో తాజాగా డబుల్ డెక్కర్ బస్సులను అందుబాటులోకి తెచ్చింది ప్రభుత్వం.సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా విశాఖలో పర్యాటక శాఖ రెండు డబుల్ డెక్కర్ బస్సులను పర్యాటకులు, స్థానికుల కోసం అందుబాటులోకి తెచ్చిన సంగతి తెలిసిందే. ఈ డబుల్ డెక్కర్ బస్సులను ఆర్కే బీచ్ నుంచి తొట్లకొండ వరకు నడుపుతున్నారు. అద్దాల బస్సులో కూర్చుని సాగర తీరం అందాలను వీక్షించేలా ఈ డబుల్ డెక్కర్ బస్సులను ఏర్పాటు చేశారు. మొత్తం 16 కిలోమీటర్ల మేరకు ఈ బస్సులు నడుస్తున్నాయి. ఈ డబుల్ డెక్కర్ బస్సులలో పెద్దలకు రూ.250, పిల్లలకు రూ.100 చొప్పున టికెట్ ధర నిర్ణయించారు. అయితే ఇందులో ప్రత్యేకమైన సౌకర్యం ఏమిటంటే.. ఎక్కడైనా దిగి, ఎక్కడైనా ఎక్కొచ్చు. అలాగే 24 గంటల పాటు ఈ టికెట్ చెల్లుతుంది. టికెట్ కౌంటర్లను కూడా రెండుచోట్ల ఏర్పాటు చేశారు. రుషికొండ బీచ్‌తో పాటుగా, ఆర్కే బీచ్ వద్ద టికెట్ కౌంటర్లు అందుబాటులోకి తెచ్చారు.మరోవైపు ప్రతి గంటకూ ఓ బస్సు ఉండేలా ఈ డబుల్ డెక్కర్ బస్సులను నడుపుతున్నారు. ఆర్కే బీచ్ వద్ద మొదలుపెడితే.. టీయూ142, సబ్‌మెరైన్ మీదుగా సీ హారియర్ అండ్ హెలికాప్టర్ మ్యూజియం, వైజాగ్ మ్యూజియం, వీఎంఆర్‌డీఏ పార్కుతో పాటుగా, కైలాసగిరి రోప్‌వే, తెన్నేటి పార్కు, వైజాగ్ జూ పార్కు, ఇస్కాన్ టెంపుల్, శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం, రుషికొండ బీచ్ జంక్షన్, తొట్లకొండ వరకు ఈ డబుల్ డెక్కర్ బస్సులు అందుబాటులో ఉన్నాయి. ప్రతి రోజూ ఉదయం 9 నుంచి రాత్రి 7 వరకూ ఈ డబుల్ డెక్కర్ బస్సులు నడుస్తాయిమరోవైపు ముందుగా చెప్పుకున్న విధంగా ఈ డబుల్ డెక్కర్ బస్సుల నుంచి ఏ స్టాప్ వద్ద అయినా దిగొచ్చు. ఆ ప్రాంతాన్ని సందర్శించిన తర్వాత వెనకాలే వచ్చే మరో బస్సులో ఎక్కేందుకు వీలుంది. ఈ సమాచారాన్ని పర్యాటకులకు గైడ్‌లు అందిస్తారు.

## వర్మ మౌనం వెనుక వ్యూహం

కాకినాడ, సెప్టెంబర్ 11, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తోన్న కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో ఏ అధికారిక కార్యక్రమాల్లోనూ ఒక్క వర్మ తప్ప తెలుగు దేశం పార్టీ ద్వితీయ శ్రేణి నాయకత్వం ఎందుకు కనిపించడం లేదు. దీనికి బదులు దొరకని ప్రశ్నగా పిఠాపురం నియోజకవర్గంలో టీడీపీ పరిస్థితి కనిపిస్తోంది. మన అనే భావన ఉంటే ఎంతదూరమైనా వెళ్తాం.. తీరా అక్కడకు వెళ్లాక ఎవ్వరూ పట్టించుకోకపోతే.. కనీసం పలుకరింపునకు కూడా నోచుకోకపోతే.. అక్కడ ఇమడలేని పరిస్థితి ఎదురవుతుంది.. ఆరోజు ఏదోలా సమయం గడిపి రేపన్నాక వెళ్లేందుకు కూడా ఇష్ట పడం.. సరిగ్గా ఇలానే ఉందట పిఠాపురం నియోజకవర్గంలోని తెలుగు తమ్ముళ్ల పరిస్థితి. పిలవని పేరంటానికి మనదే కదా అని వెళితే కనీస గుర్తింపు లేని చోట ఇమడలేక.. అటు బయట చెప్పుకోలేక సతమతమవుతున్నారట పిఠాపురంలోని తెలుగు తమ్ముళ్లు. నియోజకవర్గ నాయకునితో చెప్పుకుందామంటే కొన్ని సందర్భాల్లో ఆయనకే ఏమీ తెలియని పరిస్థితి ఎదుర్కొంటున్నారని, ఇక ఆయన మాకే న్యాయం చేస్తాడని లోలోన మధన పడిపోతున్నారట.. పై అధిష్టానికి చెప్పుకుందామంటూ ఇదంతా కావాలనే వర్మ చేస్తున్నారా అన్న ప్రచారంతో ముందుకు అడుగు పడక తెగ ఫీల్ అయిపోతున్నారట. కేడర్ పరిస్థితి ఇలా ఉంటే ఇక టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ వర్మ పరిస్థితి మరో విధంగా ఉంది. ప్రాధాన్యత లేకుండా పోయిన తెలుగు తమ్ముళ్లను సంతృప్తి పరచలేక.. మరోపక్క అధిష్టానాన్ని ప్రశ్నించలేక సంకట పరిస్థితిని ఎదుర్కొంటున్నారట. మొత్తంమీద పిఠాపురం కూటమిలో మాత్రం నివురుగప్పిన నిప్పులా ఉన్న పరిస్థితి ఎప్పుడు లావా మాదిరి ఉప్పొంగుతుందా అనేలా పరిస్థితి ఉందని అర్థం అవుతుంది..పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో తెలుగుదేశం పార్టీకి సంకట పరిస్థితి ఎదుర్కొంటుందా అన్న ప్రశ్నకు టీడీపీ కార్యకర్తలు ఔననే సమాధానం చెబుతున్నారు. ఇక్కడ జరుగుతున్ నఏ అధికారిక కార్యక్రమాలకు తెలుగు తమ్ముళ్లకు ఏ కబురు ఉండటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిఠాపురంలో ఆది నుంచి టిడిపి వర్సెస్ జనసేనగానే పరిస్థితి ఉంది. తొలినాళ్లలో వర్మకు సీటు విషయంలో అలజడి రేగిన తర్వాత చంద్రబాబు హామీతో ఆయన వెనక్కి తగ్గి పవన్‌కు మద్దతు నిలిచారు. అయితే ఆ తర్వాత జరిగిన పరిణామాలలో పవన్ వెంటే నడుస్తోన్న వర్మ పలు సందర్భాల్లో చేదు అనుభవాల్ని ఎదుర్కొన్న పరిస్థితి కనిపించింది. అయితే తన అసహనాన్ని ఏ మాత్రం బయటపడకుండా జాగ్రత్త పడ్డ వర్మ తన వెంట ఉండే పార్టీ నాయకులకు దక్కని గౌరవంపై మాత్రం చాలా అసంతృప్తిలో ఉన్నారన్నది ఆయన అనుచరుల మాట. ఇదిలా ఉంటే నియోజకవర్గంలో మాత్రం ముందునుంచీ ఉన్నట్లే టిడిపి-జనసేన మధ్య ఎడమోహం పెడమోహంగానే ఉంది పరిస్థితి. మూడు పార్టీలు కలిసి చేసిన కార్యక్రమాల్లో కనీసం పట్టుమని పది మంది టీడీపీ నాయకులు లేని విధంగా పరిస్థితి మారింది. పదవుల పంపకాల్లో అధిష్టానమే అన్ని లెక్కలు చూస్తోందని సర్ధుకు పోతున్నా.. ఆఖరికి ఎవరికి ఏ పదవి వచ్చినా సర్ధుకుపోతున్నారట. ఎందుకంటే పాలన పెత్తనంలో తమకు ఎటువంటి అవకాశం ఇవ్వడం లేదన్న నిస్తేజంలో అసలు మాకు పదవుందా.. అని ప్రశ్నిస్తూ టిడిపి నేతలు బాహాటంగా విమర్శిస్తున్నారు. దీనిపై వర్మ ఎన్నిసార్లు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో తెలుగు తమ్ముళ్లకు ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. పిఠాపురం పేరు చెబితే ప్రస్తుతం పవన్ మాటే వినిపిస్తోంది. దీంతో టిడిపిని నమ్ముకున్న వారికి కేవలం టిడిపి ప్రచార కార్యక్రమాలు తప్పితే పథకాలు, వాటి అమలకు సంబంధించి అధికారికంగా కబుర్లు రావడం లేదని టిడిపి నేతలే చెబుతున్నారు. తమ అధినాయకుడు నిత్యం టెలికాన్ఫరెన్స్ లలో కబుర్లు తప్పితే తమకు ఎటువంటి అవకాశాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో పురుషోత్తపట్నం వాటర్ పంపింగ్ ప్రారంభానికి పిఠాపురం టిడిపి ఇన్‌ఛార్జి వర్మకు ఎటువంటి కబురు రాలేదు. కొరుప్రోలు శ్రీనుకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా జనసేన నేతలే సమీక్ష నిర్వహించేశారు. దీనిపై కొరుప్రోలు శ్రీను సోషల్ మీడియాలో బాహాటంగానే ఆవేదన వ్యక్తం చేశారు. తనకు జరిగిన అవమానంపై ఓ వీడియోను విడుదల చేశారు. పాదగయలో జరిగిన సామూహిక వరలక్ష్మి వ్రతాలకు సంబంధించి ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులు, జనసేన నాయకులే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## తిరుపతి నుంచి షిర్డీకి మరిన్ని సర్వీసులు

తిరుపతి సెప్టెంబర్ 11, తిరుపతి మీదుగా షిర్డీ వెళ్లాలనుకునే ప్రయాణికులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. ఎప్పటి నుంచో భక్తుల నుంచి ఉన్న అభ్యర్థనకు గ్రీన్ సిగ్నల్ పడింది. రోజూ తిరుపతి షిర్డీ మధ్య ట్రైన్ నడపాలనే రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్ధనకు కేంద్ర రైల్వే శాఖ ఓకే చెప్పింది. దీంతో త్వరలోనే ఈ ఈ రెండు స్టేషన్‌ల మధ్య ప్రతి రోజూ ట్రైన్ నడవబోతోంది. తిరుపతి షిర్డీ మధ్య ప్రస్తుతం 07637/07638 నెంబర్ ఉన్న ట్రైన్ నడుస్తోంది. ఇది కేవలం ఆదివారం మాత్రమే అందుబాటులో ఉంటుంది. దీన్ని ప్రతి రోజూ నడపాలని ప్రభుత్వం నిర్ణయించింది. త్వరలోనే ఈ ట్రైన్ ప్రతి రోజూ భక్తులకు అందుబాటులో ఉంటుంది. ఈ మధ్య కాలంలో ఈ ట్రైన్ అన్ని రోజుల పాటు నడపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రానికి లేఖ రాశారు. చంద్రబాబు లేఖపై స్పందించిన రైల్వే శాఖ తిరుపతి షిర్డీ మధ్య ప్రతిరోజూ ట్రైన్ నడిపేందుకు అంగీకరిస్తూ ప్రతి లేఖ రాసింది. తిరుపతి నుంచి షిర్డీ మధ్య సుమారు 1074 కిలోమీటర్ల రైల్వే దూరం ఉంటుంది. అయితే వివిధ ప్రాంతాలను కలుపుతూ నడుస్తున్న రైళ్లు దాదాపు 1369 నుంచి 1439 కిలోమీటర్ల వరకు ఉంటుంది. ఈ రెండు ప్రధాన పుణ్యక్షేత్రాల మధ్య మూడు రైళ్లు అందుబాటులో ఉన్నాయి. ఇవి వారానికి ఒకటి లేదా రెండు రోజులు నడుస్తాయి. వాటిలో ప్రధానమైంది 1. %ుూ్ాచీూ×% స్పెషల్ ఫేర్ సమ్మర్ స్పెషల్ (07637) ఇది తిరుపతి (%ుూ్%)లో ప్రారంభమై సాయినగర్ షిర్డీ వరకు నడుస్తుంది. ఇందులో ప్రయాణ సమయం సుమారు 29 గంటల 15 నిమిషాలు. ఇప్పుడు కేవలం ఆదివారం మాత్రవే అందుబాటులో ఉంది. ఇది త్వరలోనే అన్ని రోజుల్లో అందుబాటులోకి రానుంది. తిరుపతి లో ఉదయం 05:30 గంటలకు బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 10:45 గంటలకు షిర్డీ చేరుకుంటుంది. ఈ ట్రైన్‌లో స్లీపర్ క్లాస్‌లో ప్రయాణం చేయాలంటే సుమారు ?780, 3%ూ% కోచ్ కోసం ?2000, 2%ూ% కోచ్ కోసం ?3000 ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఈ ట్రైన్ మొత్తం 31 స్టాప్‌లలో ఆగుతుంది. రేణిగుంట, కడప, గుంతకల్, సికింద్రాబాద్, నిజామాబాద్, ఔరంగాబాద్ మొదలైనవి స్టేషన్లు ఉన్నాయి. 17417 నెంబర్ గల వీక్లీ ఎక్స్‌ప్రెస్ కూడా ఉంది. ఇది తిరుపతి- షిర్డీ మధ్య కేవలం మంగళవారం మాత్రమే అందుబాటులో ఉంటుంది. తిరుపతిలో ఉదయం 8:15 గంటలకు బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 10:45 గంటలకు షిర్డీకి చేరుకుంటుంది. ఈ ట్రైన్ కూడా రేణిగుంట, కడప, గుంతకల్, సికింద్రాబాద్, ఔరంగాబాద్, మన్మాడ్ మొదలైనవి 32 స్టేషన్‌లలో ఆగుతుంది. 16733నెంబర్‌తో ఉన్న %=వీవీ ాఖనాూ% ఎక్స్‌ప్రెస్ కూడా అందుబాటులో ఉంది. ఇది రామేశ్వరం నుంచి ఓఖా వరకు నడుస్తుంది, కానీ తిరుపతి నుంచి నాగర్‌సోల్ వరకు సేవలను అందిస్తుంది. ఇది షిర్డీకి సమీపంలో ఉంది. ఈ ట్రైన శనివారం మాత్రమే నడుస్తోంది.

